11-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఇప్పుడు నాటకం పూర్తవుతుంది, ఇంటికి వెళ్ళాలి, కావున ఈ శరీరం రూపీ వస్త్రాన్ని మర్చిపోతూ వెళ్ళండి, స్వయాన్ని అశరీరి ఆత్మగా భావించండి"

**ప్రశ్న:-** ఏ అద్భుతమైన ఆట సంగమములోనే జరుగుతుంది, ఇతర యుగాలలో జరుగదు?

**జవాబు:-** విడాకులు ఇచ్చే (వేరు చేసే) ఆట. రాముడు, రావణుడి నుండి వేరు చేస్తారు. రావణుడు మళ్ళీ రాముడి నుండి వేరు చేస్తాడు. ఇది చాలా అద్భుతమైన ఆట. తండ్రిని మర్చిపోవడం వలన మాయ బాంబు తగులుతుంది, అందుకే తండ్రి శిక్షణను ఇస్తారు - పిల్లలూ, మీ స్వధర్మంలో స్థితులవ్వండి, దేహ సహితంగా దేహపు సర్వ ధర్మాలను మర్చిపోతూ వెళ్ళండి. స్మృతి చేసేందుకు చాలా బాగా పురుషార్థం చేస్తూ ఉండండి. దేహీ-అభిమానులుగా అవ్వండి.

**పాట:- ఎవరైతే ప్రియమైనవారితో ఉంటారో...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. రోజూ జ్ఞానామృత మానస సరోవరంలో స్నానం చేస్తూ ఆత్మను మరియు శరీరాన్ని రెండింటినీ పావనంగా తయారుచేసుకోవాలి. మాయ మతాన్ని వదిలి తండ్రి మతముపై నడవాలి.
2. ఇది అమూల్యమైన సంగమ సమయం, ఈ సమయంలో శ్రీమతంపై నడుస్తూ సేవ చేయాలి. సత్యమైన వ్యాసులుగా అయి సత్యమైన గీతను వినాలి మరియు వినిపించాలి. రూప్-బసంత్ (యోగ స్వరూపులు-జ్ఞాన స్వరూపులు)గా అవ్వాలి.

## వరదానము:- అనేక రకాల మంటల నుండి స్వయం రక్షింపబడే మరియు సర్వులను రక్షించే సత్యమైన దయార్ద్ర హృదయ భవ

నేటి మానవుడు అనేక రకాల మంటలలో కాలిపోతూ ఉన్నాడు. అనేక రకాల దుఃఖము, చింతలు, సమస్యలు... భిన్న-భిన్న రకాలుగా ఈ దెబ్బలేవైతే ఆత్మలకు తగులుతున్నాయో, ఈ మంటలు జీవించి ఉండగానే కాలిపోతున్న అనుభవం కలిగిస్తాయి. కానీ మీరు అటువంటి జీవితము నుండి బయటకు వచ్చి శ్రేష్ఠ జీవితములోకి వచ్చారు, మీరు శీతలమైన సాగర తీరములో కూర్చున్నారు. అతీంద్రియ సుఖము, శాంతి యొక్క ప్రాప్తిలో ఇమిడి ఉన్నారు, కనుక దయార్ద్ర హృదయులై ఇతర ఆత్మలను కూడా అనేక రకాల మంటల నుండి రక్షించండి. వీధి-వీధిలోనూ జ్ఞాన స్థానాలను తయారుచేసి అందరికీ ఆశ్రయాన్ని ఇవ్వండి.

## స్లోగన్:- ఎవరికైతే ఒక్క తండ్రితో సత్యమైన ప్రీతి ఉంటుందో, వారికి అశరీరిగా అవ్వటము సహజము.

12-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - మీరు సర్వ గుణాలలో 100 శాతం సంపన్నులుగా అవ్వాలి, నేను ఎంతవరకు పావనంగా అయ్యాను అని హృదయం రూపీ దర్పణములో చూసుకోవాలి"

**ప్రశ్న:-** పిల్లలైన మీరు ఏ ఉత్సవాన్ని రోజూ జరుపుకుంటారు మరియు మనుష్యులు ఏ ఉత్సవాన్ని జరుపుకుంటారు?

**జవాబు:-** మీరు దైవీ ధర్మ స్థాపన అనగా భారత్‌ను స్వర్గముగా తయారుచేసే ఉత్సవాన్ని రోజూ జరుపుకుంటారు. రోజూ మీరు మనుష్యులను దేవతలుగా తయారుచేసే అంటును కట్టాలి. ఆ మనుష్యులైతే అడవిలోని ముళ్ళకు అంటు కడతారు మరియు దానికి వన మహోత్సవము అన్న పేరును పెడతారు. మీరు ముళ్ళను పుష్పాలుగా తయారుచేసే ఉత్సవాన్ని రోజూ జరుపుకుంటారు. మీరు జరుపుకునే లాంటి ఉత్సవాన్ని ఇంకెవ్వరూ జరుపుకోలేరు.

**పాట:- ముఖాన్ని చూసుకో ఓ ప్రాణీ...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. యోగబలం ద్వారా విషయ వైతరిణీ అనే పెద్ద కాలువను దాటాలి. తప్పుడు సంకల్పాలలో వాడిపోకూడదు. దృఢంగా ఉండాలి.
2. పూజ్యనీయులుగా అయ్యేందుకు తండ్రితో కలిసి భారత్‌ను శిరోకిరీటముగా తయారుచేసే సేవను చేయాలి.

## వరదానము:- ట్రస్టీగా అయ్యి లౌకిక బాధ్యతలను సంభాళిస్తూ కూడా అలసట లేనివారిగా ఉండే డబుల్ లైట్ భవ

లౌకిక బాధ్యతలను సంభాళిస్తూ సేవ యొక్క బాధ్యతను కూడా సంభాళించటము, దీనికి డబుల్ లాభము లభిస్తుంది. డబుల్ బాధ్యతలైనట్లయితే డబుల్ ప్రాప్తి ఉంటుంది. కానీ డబుల్ బాధ్యతలు ఉన్నా కూడా డబుల్ లైట్‌గా ఉండేందుకు స్వయాన్ని ట్రస్టీగా భావించి బాధ్యతలను సంభాళించినట్లయితే అలసట అనుభవము కాదు. ఎవరైతే – నా గృహస్థము, నా ప్రవృత్తి అని భావిస్తారో, వారికి భారము అనుభవమవుతుంది. నా అనేదే లేనప్పుడు ఇక భారము ఏ విషయములో ఉంటుంది.

## స్లోగన్:- సదా జ్ఞాన సూర్యుని సమ్ముఖములో ఉన్నట్లయితే భాగ్యము రూపీ నీడ మీతో పాటు ఉంటుంది.

13-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీకు ఎవరి పట్ల వైరము ఉండకూడదు ఎందుకంటే మీరు అందరి కళ్యాణకారులు, వైరము పెట్టుకునేవారిని హాఫ్ కాస్ట్ బ్రాహ్మణులు (సగం శూద్రులు, సగం బ్రాహ్మణులు) అని అంటారు"

**ప్రశ్న:-** ఏ స్మృతి బుద్ధిలో సదా ఉన్నట్లయితే నిర్భయులుగా అవుతారు?

**జవాబు:-** సదా స్మృతిలో ఉండాలి - మేము సత్యఖండానికి అధిపతులైన దేవీ దేవతలుగా అవుతున్నాము, శరీరాన్ని ఎవరైనా హతమార్చగలరేమో కానీ ఆత్మను హతమార్చలేరు. తుపాకి గుండు శరీరానికే తగులుతుంది. ఆత్మనైన నేనైతే బాబా వద్దకు వెళ్ళిపోతున్నాను, నాకు భయమేమి ఉంది. మనం కూర్చున్నాము, పై నుండి ఇంటి కప్పు పడిపోతుంది, మనం బాబా వద్దకు వెళ్ళిపోతాము. ఇందులో భయపడే విషయమేదీ లేదు. ఈ విధంగా నిర్భయులుగా అవ్వాలి.

**పాట:- మాతా, ఓ మాతా...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. కలియుగీ తమోప్రధాన సంస్కారాలను తొలగించుకుని సత్యమైన బ్రాహ్మణులుగా అవ్వాలి. ఎవరి పట్లా వైరము పెట్టుకోకూడదు.
2. నిర్భయులుగా అయ్యేందుకు ఆత్మాభిమానులుగా ఉండే అభ్యాసము చేయాలి. మనము శివశక్తి సైన్యము, మనము సత్యఖండానికి అధిపతులుగా అవ్వాలి - ఈ నషాలోనే ఉండాలి.

## వరదానము:- కలియుగీ వాయుమండలంలో ఉంటూ దాని వైబ్రేషన్ల నుండి సురక్షితంగా ఉండే స్వరాజ్యాధికారీ భవ

ఎవరినైతే ఏ కర్మేంద్రియము తన వైపుకు ఆకర్షించదో, ఎవరైతే సదా ఒక్క తండ్రి వైపే ఆకర్షితులై ఉంటారో, వారినే స్వరాజ్యాధికారీ అని అంటారు. ఏ వ్యక్తి లేక వస్తువు వైపుకు ఆకర్షణ వెళ్ళకూడదు. ఇటువంటి రాజ్యాధికారులే తపస్వీలు, అటువంటి హంసలే, కొంగల యొక్క కలియుగీ వాయుమండలంలో ఉంటూ కూడా సదా సురక్షితంగా ఉంటారు. వారిని ప్రాపంచిక వైబ్రేషన్లు కొద్దిగా కూడా ఆకర్షించవు. అన్ని ఫిర్యాదులు సమాప్తమైపోతాయి.

## స్లోగన్:- చెడును మంచిలోకి మార్చివేయడమే ఉన్నతమైన బ్రాహ్మణుల శ్రేష్ఠ శక్తి.

14-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - స్మృతి యొక్క అభ్యాసాన్ని సహజం చేసుకునేందుకు తండ్రిని కొన్ని సార్లు తండ్రి రూపంలో, కొన్ని సార్లు టీచర్ రూపంలో, మరి కొన్ని సార్లు సద్గురువు రూపంలో స్మృతి చేయండి"**

**ప్రశ్న:-** పిల్లలైన మీరు ఇప్పుడు మొత్తం విశ్వమంతటిలోనూ ఏ దండోరాను మ్రోగించాలి?

**జవాబు:-** ఇప్పుడు దండోరా మ్రోగించండి - సుఖమయ ప్రపంచమైన స్వర్గ రచయిత స్వయంగా రాజయోగాన్ని నేర్పించేందుకు వచ్చారు. వారు పిల్లల కోసం అరచేతిలో వైకుంఠాన్ని తీసుకువచ్చారు, అందుకే రాజయోగాన్ని నేర్చుకోండి అని దండోరా మ్రోగించండి. తండ్రి స్వయంగా చెప్తున్నారు - పిల్లలూ , ఇప్పుడు మీ 84 జన్మలూ పూర్తయ్యాయి, మీరు నాతోపాటు ఇంటికి రావాలి, అందుకే దేహ భానాన్ని వదిలి అశరీరిగా అవ్వండి. దైవీ గుణాలను ధారణ చేసినట్లయితే దైవీ ప్రపంచములోకి వెళ్ళిపోతారు.

**పాట:- నా మనసు అనే ద్వారములోకి ఎవరు వచ్చారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రి సమానంగా త్రికాలదర్శులుగా, త్రినేత్రులుగా, త్రిలోకీనాథులుగా అవ్వాలి. తండ్రి మహిమలో స్వయాన్ని మాస్టర్లుగా తయారుచేసుకోవాలి.
2. డబుల్ అహింసకులుగా అవ్వాలి. ఏ వికారానికైనా వశీభూతులై హింసను చేయకూడదు. తండ్రికి సహాయకులుగా అయి అందరినీ పావనంగా తయారుచేసే సేవను చేయాలి.

**వరదానము:- జ్వాలా రూపీ స్మృతి ద్వారా స్వయాన్ని పరివర్తన చేసుకుని బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా, ఫరిశ్తాల నుండి దేవతలుగా కండి**

ఏ విధంగా అగ్నిలో ఏదైనా వస్తువును వేసినప్పుడు దాని నామము, రూపము, గుణము, అన్నీ మారిపోతాయో, అలాగే ఎప్పుడైతే తండ్రి స్మృతి రూపీ లగనము అనే అగ్నిలో పడినట్లయితే పరివర్తన అయిపోతారు. మనుష్యుల నుండి బ్రాహ్మణులుగా, బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా, ఫరిశ్తాల నుండి దేవతలుగా అవుతారు. ఏ విధంగా పచ్చి మట్టిని అచ్చులలో వేసి దానిని అగ్నిలో పెట్టినప్పుడు అవి ఇటుకలుగా అవుతాయో, అలాగే ఈ పరివర్తన కూడా జరుగుతుంది, అందుకే స్మృతిని జ్వాలా రూపము అని అంటారు.

**స్లోగన్:- ఎవరైతే ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు శీతల స్వరూపాన్ని మరియు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు జ్వాలా స్వరూపాన్ని ధారణ చేయగలరో, వారే శక్తిశాలి ఆత్మ.**

15-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - మీరు రుద్ర జ్ఞాన యజ్ఞములో కూర్చున్నారు, రుద్రుడైన శివబాబా మీకు ఏదైతే వినిపిస్తున్నారో దానిని మీరు విని ఇతరులకు తప్పకుండా వినిపించాలి"

**ప్రశ్న:-** తండ్రి కూడా యజ్ఞాన్ని రచించారు మరియు మనుష్యులు కూడా యజ్ఞాలను రచిస్తారు – ఈ రెండింటిలోనూ ముఖ్యమైన తేడా ఏమిటి?

**జవాబు:-** మనుష్యులు శాంతి ఏర్పడాలని అనగా వినాశనం జరగకూడదని రుద్ర యజ్ఞాన్ని రచిస్తారు కానీ తండ్రి ఈ యజ్ఞము నుండి వినాశ జ్వాల వెలువడాలని మరియు భారత్ స్వర్గముగా అవ్వాలని రుద్ర యజ్ఞాన్ని రచించారు. తండ్రి రచించిన ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము ద్వారా మీరు నరుని నుండి నారాయణునిగా అనగా మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. ఆ యజ్ఞము ద్వారానైతే ఎటువంటి ప్రాప్తి కలుగదు.

**పాట:- నిన్ను పిలవాలని నా మనస్సు కోరుకుంటోంది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. అర్పణమవ్వడంతో పాటు మీ బుద్ధిని విశాలంగా చేసుకోవాలి. ఉన్నత పదవి కొరకు బాగా ధారణ చేయాలి మరియు చేయించాలి.
2. తండ్రి సమానముగా నిరహంకారులుగా అవ్వాలి. అహంకారాన్ని వదిలి తండ్రి పట్ల అతి ప్రేమను మరియు గౌరవాన్ని ఉంచాలి. దేహాభిమానంలోకి రాకూడదు.

## వరదానము:- యజమానులుగా అయి కర్మేంద్రియాల ద్వారా కర్మలు చేయించే కర్మయోగీ, కర్మబంధన ముక్త భవ

బ్రాహ్మణ జీవితము కర్మబంధనంతో కూడిన జీవితము కాదు, అది కర్మయోగీ జీవితము. కర్మేంద్రియాలకు యజమానులుగా అయి ఏది కావాలనుకుంటే అది, ఎలా కావాలనుకుంటే అలా, ఎంత సమయం కర్మ చేయాలనుకుంటే అంత సమయము కర్మేంద్రియాలతో చేయిస్తూ వెళ్ళినట్లయితే బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా అవుతారు, కర్మబంధనాలు సమాప్తమైపోతాయి. ఈ దేహము సేవార్థము లభించింది, కర్మబంధనాలతో కూడిన లెక్కాచారాల జీవితము సమాప్తమైంది. పాత దేహము మరియు దేహ ప్రపంచపు సంబంధాలు సమాప్తమయ్యాయి, అందుకే దీనిని మరజీవా జీవితము అని అంటారు.

## స్లోగన్:- హృదయాభిరాముని తోడును అనుభవం చేయాలంటే సాక్షీ స్వరూప స్థితిలో ఉండండి.

16-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఇంటి-ఇంటినీ స్వర్గముగా తయారుచేసే బాధ్యత పిల్లలైన మీపై ఉంది, అందరికీ పతితుల నుండి పావనులుగా అయ్యే లక్ష్యాన్ని ఇవ్వాలి, దైవీ గుణాలను ధారణ చేయాలి"

**ప్రశ్న:-** ఈశ్వరీయ ఒడిలోకి రావడం ద్వారా పిల్లలైన మీకు ఏ అనుభవం కలుగుతుంది?

**జవాబు:-** మంగళ మిలనాన్ని జరుపుకునే అనుభవము ఈశ్వరీయ ఒడిలోకి వచ్చే పిల్లలకు కలుగుతుంది. సంగమయుగము ఈశ్వరునితో మిలనము జరుపుకునే యుగము అని మీకు తెలుసు. మీరు ఈశ్వరునితో మిలనము జరుపుకొని భారత్‌ను స్వర్గముగా తయారుచేస్తారు. ఈ సమయంలో పిల్లలైన మీరు సమ్ముఖముగా కలుసుకుంటారు. మొత్తం కల్పములో ఇంకెవ్వరూ సమ్ముఖముగా మిలనాన్ని జరుపుకోలేరు. ఇది మీ చాలా చిన్నని ఈశ్వరీయ కులము. శివబాబా తాతగారు, బ్రహ్మా తండ్రి మరియు పిల్లలైన మీరు సోదరీ-సోదరులు, ఇంకే సంబంధమూ లేదు.

**పాట:- కొత్త యుగపు మొగ్గలు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. లోపల ఉన్న అవగుణాలను పరిశీలించుకొని వాటిని తొలగించుకోవాలి. సాంగత్య దోషము నుండి స్వయాన్ని సంభాళించుకోవాలి. దేవతల గుణాలను ధారణ చేసి స్వయాన్ని అర్హులుగా తయారుచేసుకోవాలి.
2. ఇంటి-ఇంటినీ స్వర్గముగా తయారుచేసే సేవను చేయాలి. భూతాలను తండ్రి స్మృతి ద్వారా పారద్రోలాలి. తండ్రితో మంగళ మిలనాన్ని జరుపుకుంటూ ఉండాలి.

**వరదానము:- తమ అనాది సంస్కారాలను ఇమర్జ్ (ప్రత్యక్షం) చేసుకొని సర్వ సమస్యలను దాటి వేసే ఎగిరే పక్షి భవ**

మీరంతా అనాది రూపంలో ఎగిరేటువంటివారు, కానీ భారము కారణంగా ఎగిరే పక్షులకు బదులుగా పంజరములోని పక్షులుగా అయిపోయారు. ఇప్పుడు మళ్ళీ అనాది సంస్కారాలను ఇమర్జ్ చేసుకోండి అనగా ఫరిశ్తా రూపంలో స్థితులవ్వండి, దీనినే సహజ పురుషార్థము అని అంటారు. ఎగిరే పక్షులుగా అయినట్లయితే పరిస్థితులు కిందికి వెళ్ళిపోతాయి మరియు మీరు పైకి వెళ్ళిపోతారు. ఇదే సర్వ సమస్యలకు సమాధానము.

**స్లోగన్:- ప్రతి అడుగులో కళ్యాణము ఉందని భావిస్తూ ప్రతి ఆత్మకు శాంతి శక్తిని దానమివ్వడమే సత్యమైన సేవ.**

17-09-23 ప్రాతః మురళి ఓంశాంతి “అవ్యక్త బాప్‌దాదా” రివైజ్-13-12-95 మధువనం

## “వ్యర్థమైన మాటలు, డిస్టర్బ్ చేసే మాటల నుండి స్వయాన్ని ముక్తులుగా చేసుకుని మాటల పొదుపు చెయ్యండి”

- ఈరోజు బాప్‌దాదా మీ అందరితోపాటు నలువైపుల ఉన్న ఆత్మలను చూస్తున్నారు.
- ఎవరైతే సదా సంగమములో తండ్రి యొక్క హృదయ సింహాసనాధికారులుగా స్వతహాగా మరియు సదా ఉంటారో, ఎవరైతే సదా ఆది నుండి అంతిమము వరకు స్వప్నమాత్రంగా కానీ, సంకల్పమాత్రంగా కానీ పవిత్రతా వ్రతంలో సదా ఉంటారో, ఆ శ్రేష్ఠ ఆత్మలే సింహాసనాధికారులుగా అవ్వగలరు. ఎవరైతే నాలుగు సబ్జెక్టులలోనూ మంచి మార్కులు తీసుకుంటారో, ఆది నుండి అంతిమం వరకు మంచి నంబరులో పాస్ అవుతారో, వారినే పాస్ విత్ ఆనర్ అని అంటారు.
- ఈ రోజు బాప్‌దాదా విశేషంగా దేని పట్ల అటెన్షన్ ఇప్పిస్తున్నారంటే – వ్యర్థమైన మాటలు ఏవైతే ఎవరికీ ఇష్టమనిపించవో, సదా కొరకు ఆ మాటలను సమాప్తము చెయ్యండి. ఇతరులను డిస్టర్బ్ చేసే మాటలను మరియు వ్యర్థమైన మాటలను మాట్లాడకండి. “తక్కువగా మాట్లాడండి, నెమ్మదిగా మాట్లాడండి” అన్నది మీ స్లోగన్.
- యుక్తియుక్తమైన మాటలను మాట్లాడండి, పనికొచ్చే మాటలను మాట్లాడండి, వ్యర్థాన్ని మాట్లాడకండి. మాట్లాడటం మొదలుపెట్టినప్పుడు ఒక గంటలో చెక్ చేసుకోండి – మాట్లాడిన మాటలలో ఎన్ని వ్యర్థమైన మాటలు ఉన్నాయి, ఎన్ని సత్య వచనాలు ఉన్నాయి. మాటల విలువను తెలుసుకోండి. అపశబ్దాలను మాట్లాడకండి, శుభమైన మాటలను మాట్లాడండి.

### వరదానము:- లౌకికాన్ని అలౌకికములోకి పరివర్తన చేసి ఇంటిని మందిరముగా తయారుచేసే ఆకర్షణా మూర్త భవ

ప్రవృత్తిలో ఉంటూ ఇంటి వాయుమండలాన్ని ఎలా తయారుచేయండంటే అందులో ఎటువంటి లౌకికత ఉండకూడదు. ఎవరు వచ్చినా సరే వారు ఏమని అనుభవం చేయాలంటే – వీరు అలౌకికమైనవారు, లౌకికమైనవారు కారు, ఇది సాధారణమైన ఇల్లు కాదు, ఇది ఒక మందిరము అని. ఇది పవిత్ర ప్రవృత్తిలోనివారి సేవకు ప్రత్యక్ష స్వరూపము. స్థానమూ సేవ చేయాలి, వాయుమండలము కూడా సేవ చేయాలి. ఏ విధంగా మందిరం యొక్క వాయుమండలము అందరినీ ఆకర్షిస్తుందో, అలా మీ ఇంటి నుండి పవిత్రతా సుగంధము వెలువడాలి, అప్పుడు ఆ సుగంధము స్వతహాగా నలువైపులా వ్యాపిస్తుంది మరియు అందరినీ ఆకర్షిస్తుంది.

### స్లోగన్:- మనస్సును, బుద్ధిని దృఢత్వంతో ఏకాగ్రం చేసి బలహీనతలను భస్మం చేయండి - అప్పుడే సత్యమైన యోగీ అని అంటారు.